ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 13 | నవంబరు, 2025 | పేజీలు :08

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



వివరాలు మెయిన్‌లో...

# సర్దార్ వల్లబాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా ఐక్యత మార్చ్






**ప్రజాపక్షం/సంగారెడ్డి :** దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ 150వ జయంతి సందర్బంగా బుదవారం సంగారెడ్డిలో ఐక్యత మార్చ్ ఘనంగా జరిగింది. కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వశాఖ ఆద్వర్యంలోని మై భారత్ సంస్థ సమన్వయంతో ఐబి నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య వివిధ శాఖల అదికారులు ,విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వందే మాతరం “ జై హింద్ ” నినాదాలతో నగరం మార్మోగింది**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపి రఘునందన్‌రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వందే మాతరం గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్బంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ట భారత్ తో పాటు దేశానికి స్వాతంత్యం సిద్దించిన 100 వ సంవత్సరం 2047 వరకు భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్దార్ వల్లబాయి పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక అయన చూపిన మార్గంలో యువత నడవాలన్నారు. స్వాతంత్యం వచ్చిన సమయంలో భారత దేశంలో 536 సంస్థానాలతో చిన్న ముక్కలుగా ఏ ప్రాంతాని ఆ ప్రాంతం ఉండి ప్రత్యేక రాజ్యాలుగా ఉండేవని ఆ సంస్థానాలన్నిటిని భారతదేశంలో విలీనం చేసిన మహనీయడు ఆఖండ భారత నిర్మాత సర్దార్ పల్లబాయ్ పటేల్ అని అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఏకతకు సామాజిక సమగ్రతకు చేసిన కృషి ఆపూర్వమన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ సేవలను స్మరించుకుంటూ ప్రభుత్వ అధికారులు ఆయన స్పూర్తిని ప్రతి బారత పౌరుడు మరవరాదన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని అధికారులు ప్రజలు దేశభక్తి ఐక్యతా భావాన్ని నింపేందుకు కృషి చేయాలని నేతలు పిలుపు నిచ్చారు. యువతలో దేశభక్తిని పెంపోందిచడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏక్ బారత్ ఆత్మ నిర్బార్ భారత్ పేరట ఈ యూనిటీ మార్చి కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు దీపికా ప్రతిభ ,జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ,వివిధ విద్యాసంస్థల అద్యాపకులు ,విద్యార్థులు ,యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలకు హైజనిక్‌పై సంపూర్ణ అవగాహన

### వరంగల్ ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**కిషోర్ బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం మైలారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు మాట్లాడుతూ, రుతుస్రావ సమస్య వల్ల బాలికలు డ్రాప్ అవుట్స్ అవుతున్నారని తెలిపారు. ఆరోగ్యం విద్యా వికాసం పై వైద్యురాలిగా గతంలో సేవలు అందించినట్లు తెలిపారు. 2016 నుండి బాలికలకు సానిటరీ నాప్ కిన్స్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరంఉందని ఆమె స్పష్టం చేశారు. ఆరోగ్యంపై బాలికలకు మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రుతుస్రావ సమస్యను ఎలా ఎదుర్కొవాలో కిషోర బాలికలు రాబోవు తరాలకు తెలియజేయాలని సూచించారు. అవగాహన చాలా ముఖ్య తెలిపారు. మెనూస్ట్రల్ సమస్య ఉందని అనుకోవద్దని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాప్ కిన్స్ అందచేసిన ఫర్ గివ్ సంస్థ సత్యను అభినందించారు. అభినందించారు. తన నిధుల నుండి 60 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అనేక సంక్షేమ పథకాలకు నిధులు తెస్తున్న భూపాలపల్లి గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా అభినందించారు. సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడాకారులుగా, విద్యావేత్తలుగా ఎదిగి ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ పాఠశాలకు అవసరమైన సిసి కెమెరా, క్రీడా మైదానం, ప్రహరి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఋతుస్రావ సమస్యను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, గివ్ ఫర్ సొసైటీ సంస్థ అధ్యక్షులు సత్య, కో ఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# యువతీ యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం / వరంగల్:** యువతి యువకుల్లో వివేకానందుని స్పూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానందుని జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి లు పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దేనికి భయపడ కూడదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను గౌరవించి ప్రేమ చూపాలని, యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని , ఈ క్రీడల్లో పోటీల్లో పాల్గొనే పిల్లల్లో ఆత్మస్థిత్యం ఎక్కువగా ఉంటుందని, విద్యార్థి దశ నుండి క్రీడలు పిల్లలకు ఎంతో మేలుచేశాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. చదువుతోపాటు ఆటలు పోటీల్లో రాణించాలని దాని వలన మనసుకేంతో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని అదే విధంగా ఇక్కడ గెలిచిన యువతి యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వరంగల్ కి కీర్తి కిరీటాన్ని నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి, సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జాతీయ జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాగేష్, రాజేందర్ రెడ్డి, చిరంజీవిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# రంగాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/ఖానాపూర్:అజర హాస్పిటల్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలం లోని రంగాపురం గ్రామంలో ఏరియా మేనేజర్ వడ్డే రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కొందరిని మరిన్ని పరీక్షల కోసం అజరా హాస్పిటల్ హనుమకొండకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ వడ్డే రాజశేఖర్, స్టాఫ్ శ్రీలత, సంధ్య, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# సంచులతో సరి పెట్టుకోవాలా...?

ప్రజాపక్షం/నెక్కొండ: రేషన్ షాపుల ద్వారా పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత బియ్యానికి సంచులను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. కాగా ఈ సంచుల పంపిణీని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పండుగలా జరుపుకుంటూ ప్రచారం చేస్తున్నారు. దీంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. బియ్యం తప్పా మరేమీ ఇవ్వడం లేదు. మరి ఈ సంచుల్లో ఏమి వేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. గతంలో మాదిరిగా పప్పులు, నూనె, ఇతర సరుకులు ఇవ్వకపోవడంతో ఇప్పుడు ఈ సంచులు కేవలం చూసుకోడానికే లేక రానున్న రోజుల్లో కొత్త పథకాలేమైనా వస్తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అసత్య ప్రచారాలు మానండి

## తాజా మాజీ జెడ్పిటిసి ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 2023లో బారాస ప్రభుత్వం హయాంలో ఆనాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతనంగా ఏర్పడిన మండలంలో ఇక్కడి మండల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేసిన కృషి మరువలేనిదని తాజా మాజీ జెడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబం వైద్యానికి ఎక్కువ మొత్తంలో ఖర్చులు పెడుతున్నారని అలా కాకుండా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పితే పేద ప్రజలకు భారం పడకుండా ఉంటుందని రూ.1 కోటి 43లక్షలతో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆనాడే సాంక్షన్ చేశారు కానీ ఇపుడు కాంగ్రెస్ నాయకులు ఇపుడే వచ్చినట్లుగా తామే తీసుకొచ్చినట్లుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధిలో పోటీ పడండని కానీ ఉన్నవి లేనట్టుగా ప్రచారాలు నిర్వహించుకోవద్దని తెలిపారు.

# ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని నర్సంపేట సిడిపిఓ మధురిమ అన్నారు. నర్సంపేట పట్టణం లోని తెలంగాణా మైనారిటీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్, ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వారిసహకారంతోబాలల (మాన) అక్రమ రవాణా నిర్మూలన అనే అంశం పైన బాలికలకు అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి శ్రీపాల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న నర్సంపేట సిడిపిఓ మధురిమ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యల పైన అవగాహన కలిగి ప్రశ్నిస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల నిరంతరం అప్రమత్తగా ఉండి తగిన రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. షీ టీం ఎస్సై స్వాతి మాట్లాడుతూ ఆడపిల్లల, మహిళల రక్షణకు షీ టీం కృషి చేస్తుందన్నారు. షీటీంకు ఆడపిల్లల, మహిళల పిర్యాదుల గురించి వివరించారు. ఆడపిల్లలు అపరిచిత వ్యక్తులు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి



తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా వెంటనే 100 డయల్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలన్నారు. ఈకార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది నాగలక్ష్మి, సౌమ్య, సలీమా, శ్రీలేఖ, షీటీం మహిళా కానిస్టేబుల్ సౌమ్య, హోమ్ గార్డ్ లు రఫీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురై మరణించిన బాలుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:కన్నాయిగూడెం మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం తిరునగిరి రాజు సంగీతల కుమారుడు తిరునగిరి హరినాథ్ పాము కాటుకు గురై మృతి చెందగా వెంటనే సూర్య ఫోన్‌కాల్ ద్వారా హరినాథ్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.15000 వేల ఆర్థిక సాయం అందించగా మండల కాంగ్రెస్



నాయకులు వారి కుటుంబాన్ని సందర్శించి ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోట నగేష్, కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాటి రాజబాబు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ జిల్లా కమిటీ మెంబర్ సునార్కని రాంబాబు, కన్నాయిగూడెం మండల నాయకులు చిదరీ సుమన్, టౌన్ అధ్యక్షుడు మంగళరాపు సత్యం, మాజీ ఎంపిటిసి తడుకల మధుకర్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మాదాసు రాజేందర్, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు పూజారి సత్యానారాయణ, తదితరులు ఉన్నారు.

# సిసిఐ నిబంధనలు పత్తి రైతులకు శాపం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/లింగాలగణపురం:బుధవారం రోజున లింగాల గణపురం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పత్తి మిల్లు లలో నిర్వహిస్తున్న సిసిఐ కొనుగోలు కేంద్రాలను సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది. పరిశీలించిన అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలం పంటలో పత్తివేసిన రైతులు అనేక కష్టనష్టాలకు ఓర్చి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి పత్తి పంట వేయడం జరిగిందన్నారు. ప్రారంభంలో వర్షాలు పరిస్థితులు పత్తి పంట చేతికొచ్చే సమయంలో మెంతో తుపాన్తో పత్తి రైతులు జిల్లాలో దారుణంగా నష్టపోయినారని అన్నారు. చేతికొచ్చిన కొద్దిపాటి పంటను పత్తి మిల్లులలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు పత్తిని తీసుకువస్తే సిసిఐఅధికారులు నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు సరిగా చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపడుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. గతంలో ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేయగా ప్రస్తుత నిబంధన 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని నిబంధన ఉండడంతో మిగిలిన పత్తిని ప్రైవేటుకు అమ్మడంతో దాన్ని ఆసరా చేసుకొని ప్రైవేట్ వ్యాపారస్తులు 6,500 నుండి 6200 వరకు మాత్రమే కొనుగోలు చేస్తూ 2 కమిషన్ తీసుకుంటూ రైతులను దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేసే విధంగా అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జనగామ జిల్లాకు



ఆనుకొని ఉన్న గుండాల మోత్కూర్ ఆలేరు పరిసర ప్రాంత రైతులకు మిల్లులు అందుబాటులో లేకపోవడంతో జనగామకు తీసుకువస్తే వేరే జిల్లాకు సంబంధించిన పత్తిని ఇక్కడ కొనుగోలు చేయకపోవడంతో తక్కువ ధరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఈ నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవకతవకులు జరగకుండా నిరంతరం జిల్లా అధికార యంత్రాంగం నుండి నిఘా ఉండాలని మార్కెటింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా కోరారు. దీనితోపాటు కటింగ్ పేరుతో ప్రతి బండికి 50 కిలోల వరకు కోత పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తేమ శాతం కూడా 20 శాతంగా ఉన్న కొనుగోలు చేయాలని రైతు తీసుకొచ్చిన మొత్తం పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, లింగాలగణపురం మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్, నాయకులు పంతం సాయి ప్రసాద్, రాపోలు సమ్మయ్య, అజ్మీర, సురేష్ నాయక్, గండి అంజయ్య బాబు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండలంలో కలెక్టర్ పర్యటన



ప్రజాపక్షం/బచ్చన్నపేట: బచ్చన్నపేట మండలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విస్తృతంగా పర్యటించి పలు తనిఖీలు నిర్వహించారు. ముందుగా తమ్మడపల్లి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమశాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనాలని, ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించని కొనుగోలు వివరాలు ఎప్పటికపుడు నమోదు చేయని వారిపై చర్యలకు ఆదేశించారు. అనంతరం కేజీబీవీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుంది, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగారు. 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదువి మంచి మార్కులు తెచ్చుకుని జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవలన్నారు. అదేవిధంగా పీహెచ్‌సీని సందర్శించి ముందుగా స్టాఫ్ హాజరును, అలాగే వివిధ రకాల టీకాల, మందుల నిల్వలను పరిశీలించారు. పేషంట్‌లతో మాట్లాడుతూ పీహెచ్‌సీలో అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. చివరగా తహాశిల్దార్ కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్ రెవెన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్,సివిల్‌సప్లై, మార్కెటింగ్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



ప్రజాపక్షం/ వర్ధన్నపేట:ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొవాలని ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అన్నారు. బుదవారం ఐనవోలు మండలం లోని కొండల పర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భింగా ఆయన మాట్లాడుతూ మహిల గ్రామైఖ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కొనుగోలు కేద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొవాలని తెలిపారు. వర్ధన్నపేట నియోజవర్గ ఏమ్మేల్యే కేఆర్ నాగరాజు అదేశాల మేరకు ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ, సెర్ప్, పౌరసరఫరాల శాఖ మహిళ సంఘ అధికారులు. గ్రామ రైతులు కాంగ్రెస్ ప్రార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# క్రీడల్లో గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

## రాష్ట్రస్థాయి పోటీలకు అశ్విత్ ఎంపిక

ప్రజాపక్షం/కమలాపూర్:జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ కమలాపూర్‌కు చెందిన విద్యార్థిని బండి అశ్విత్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పూర్వ వరంగల్ జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడలలో జావెలిన్ త్రో ఈవెంట్ లో పాల్గొని మొదటి స్థానాన్ని గెలుచుకున్నారు. ఆమె 38.40 మీటర్లు జావెలిన్ విసిరి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ విజయం ద్వారా ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వనజ, ఆర్‌యుపి రాష్ట్ర అధ్యక్షురాలు ఎండి. అబ్దుల్లా, అధ్యాపకులు అశ్విత్ యొక్క అద్భుతమైన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అశ్విత్ యొక్క అద్భుతమైన ప్రదర్శన ఆమె కృషి, అంకిత భావం, అథ్లెటిక్ నైపుణ్యానికి నిదర్శనం. ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం, భవిష్యత్తులో కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తిని తేవాలని ఆకాంక్షించారు.

## ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్ల జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**స్థానిక గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్లో జరిగిన ఎల్ ఎఫ్ ఎల్ హెచ్‌ఎంల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ ల ప్రధాన సమస్యలైనా ఒకటి ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు తప్పకుండా ఉండాలని, ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని, గ్రీన్ పెన్ హోదాను కల్పించాలని, క్యాడర్ స్థాయిలో గుర్తించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీ ఎన్నిక కాబడింది మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా కళ్లెం వీరారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీగా తేజావత్ బాలాజీ ఆర్థిక కార్యదర్శిగా తాటికాయల సురేందర్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కాపరబోయిన శ్రీనివాస్ మహిళా కార్యదర్శిగా ప్రమీల మరియు మహిళా ఉపాధ్యాయులుగా అనిత మరియు గోధుమ రాష్ట్ర కౌన్సిలర్ గా గుగులోత్ హాలియా నాయక్ మంగు నాయక్ రాంజీ నాయక్ పులిపాటి తిరుమలేష్ మరియు అనుమాండ్ల సత్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది

## వరద బాధితులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వరంగల్‌లోని శాయంపేట ప్రణయ్‌భాస్కర్ కాలనీలో భారీ వర్షాల కారణంగా 45కుటుంబాల్లోని పేద మహిళలకు రూ.60వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను, 18మంది మహిళలకు చీరెలను, 20మంది పురుషులకు టీ షర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనర్సయ్య మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచి ఆదుకోవడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కో ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, కాకతీయ రీజియన్ చైర్మన్ దుస్స శివశంకర్, వీరభద్ర, రీజియన్ చైర్మన్ దామెర సరేశ్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్‌రెడ్డి, వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, రాయల్స్ క్లబ్ ప్రెసిడెంట్ వలపదాసు శ్యామ్‌సుందర్, సభ్యులు రజనీకాంత్, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు

### జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**యువతీ యువకుల్లో ప్రతిభాపాటవాలు వెలికితీయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు 25 ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన ఉత్సవాలు పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువతీ యువకులు వివిధ సామాజిక అంశాలు, విద్య, క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన, కవిత్వం, ఎగ్జిబిషన్స్, పెయింటింగ్స్, కథా రచనలు, జానపద నృత్యం, తదితర అంశాలలో జిల్లా స్థాయి నుండి వచ్చిన యువతీ, యువకులు తమ ప్రతిభ ను కనబరచడానికి ఒక మంచి వేదికగా ఉంటుందన్నారు. యువతి,యువకులు విద్యతోపాటు, క్రీడలు సామాజిక అంశాలలో ముఖ్యపాత్ర వహించాలని సూచించారు. తద్వారా మానసిక శారీరకంగా దృఢంగా ఉండి ఎలాంటి పరిస్థితులైనా ఎదురుకోవడానికి దోహదపడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ జిల్లాస్థా యి కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారిని గు ర్తించి జనవరి 12 నుండి న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అ ధికారి దక్షిణామూర్తి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డివైఎస్ఓజ్యోతి,జిల్లాసైన్స్ అధికారి అప్పారావు పాల్గొన్నా రు.

## తాత ముత్తాతల సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలి

### మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో షెడ్యూల్ ఏరియా మంగపేట తాహసిల్ పరిధిలోని 25 గ్రామ పంచాయతీలో కొన్ని పూర్తిగా ఉన్నా ఆదివాసి గిరిజనులు తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములు వందల ఎకరాల ఉన్నవి ఇట్టి భూమి రికార్డుకు ఎక్కలేదు ఇట్టి భూమిని సర్వే చేసి రికార్డు చేయూలంటు మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన మన్యసీమ పరిరక్ష ణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మండల కేంద్రంలో బుధవారం మీడియా సమావేశంలో నాగరాజుమాట్లాడుతూ, షెడ్యూల్ ఏరియా మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో పూర్తిగా ఆదివాసి గిరిజనలు ఉన్నా గ్రామంలో ఎండ్ల తరబడి మా తాతలు మా ముత్తాతల నుండి సాగు చేస్తున్న వివిధ రకాల రెవెన్యూ ప్రభుత్వ భూములను సర్వే చేసి అసైన్మెంట్ చేసి రికార్డులు ఎక్కించి మా ఆదివాసి గిరిజనులకు పట్టాలు ఇప్పించ గలరని మంగపేట తహాసిల్దార్ తోట రవీందర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ మండల నాయకులు తోలేం నరసింహారావు, అన్నెబోయిన సమ్మయ్య, ఆక తిరుమల్ రావు, పూనెం రాములు, పెద్దల రాంబాబు, మన్య సీమ మండల మహిళ నాయకురాలు పడిగా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పంపిణీ చేసే వరకు పోరాటం



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేసే వరకు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందనిసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజయ్య అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని ఈ నెల 14న తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగే సామూహిక రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో డబుల్ బెడ్రూం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమానికి రాజయ్య హాజరై మాట్లాడారు. డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని గత ఏడు నెలలుగా వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం, అధికారులు ఎవరూ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని పలుమార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరుపేదలతో కలిసి ఈ నెల 14న సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షను స్థానిక విశ్రాంతి భవనం ముందు ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, వ్యాపార వర్గాలు, మేధావులందరూ సంఘీభావం తెలిపి దీక్షకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు డొనక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.అమీర్, సీపీఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు శోభ, అరుణ, వరలక్ష్మి, అమీనా, షమీనాపాల్గొన్నారు.

## చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలో ఇటీవల జరిగిన చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తొర్రూరు ఎస్ఐ గొల్లముడి ఉపేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన శివార్ల ఎల్లమ్మ ఇంట్లో అక్టోబర్ 16న ఎల్లమ్మ కుటుంబ సభ్యులు వరంగల్‌లోని బంధువులను ట్రైన్ ఎక్కించడానికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ.1.90లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారు. ఈ ఘటనపై ఎల్లమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ముగ్గురు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా విచారణలో వారు చేసిన దొంగతనాలను అంగీకరించగా వెండి వస్తువులు, జడ్చర్ల, పర్వతగిరి ప్రాంతాల్లో చోరీ చేసిన రాగి, ఇత్తడి వస్తువులను స్వాధీనం చేసుకొని చోరీకి పాల్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పొన్నాల శివశంకర్, ఉప్పల్‌లోని స్వరూప్‌నగర్‌కు చెందిన తన్నీరు శివ, సత్యనారాయణపురం పాల్వంచకు చెందిన పొన్నాల రేణుకలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ముగ్గురిని కోర్టులో హాజరుపర్చి ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

## పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 12 నుండి 19వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కోదండరాములు, జిల్లా స్థాయి సభ్యులు పరుశరాములు, హరిబాబు, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ బాధ్యులు మల్లయ్య, మల్లారెడ్డి, రామస్వామి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, సఖి రేణుక, డీసీపీవో రవికాంత్, డీఎంసీ శారద, తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి బెన్షాలోమ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ ఐడీఓసీ నుండి సీసీఎల్‌ఏ వీడియో కాన్ఫరెన్స్‌కు ఏడీ ఎస్ఎల్ఆర్, ఏవో, సెక్షన్ సూపరిండెంట్‌తో కలిసి బుధవారం హాజరవడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సాదాబైనామా, అసైన్‌మెంట్ భూములు, భూ భారతి అప్లికేషన్స్, దరఖాస్తు పురోగతి మీద సీసీఎల్‌ఏ పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## కస్తూర్బాలో దంత వైద్యశిబిరం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ని కస్తూరిబా బాలికల పాఠశాలలో బుదవారం డాక్టర్ భరత్ రెడ్డి అద్వర్యంలో ఉచిత దంత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్బంగా బాలికలకు దంత పరీక్షలు చేశారు. దంత వైద్య పరిరక్ష ణపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణశ్రీ, ఉపాద్యాయులు స్టాఫ్ తదిరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి ప్రజాసంఘాల నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని చేన్నారం గ్రామానికి చేందిన తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి అడ్డూరి శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు అడ్డూరి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేత్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ డాక్టర్ బిక్షపతి,అంబేత్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ఆర్ఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లందాస్ కుమార్,గొర్రె థామస్, తాటికాయల వివేకనంద, మంద సోమన్న, మాసాని రమేష్ మల్లేపాక చంద్రమౌళి జన్ను రాజు, తదితరులుపాల్గొన్నారు.

## బాసర సరస్వతి దేవిని దర్శించుకున్న విద్యార్థులు..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున వెలసిన బాసర శ్రీసరస్వతి తల్లి దేవాలయాన్ని మండలంలోని రత్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం దర్శించుకున్నారు. హైదరాబాద్ రామకృష్ణమఠం ఆధ్వర్యంలో బాసర క్షేత్రానికి ఉపాధ్యాయులతో కలసి బయలుదేరి వెళ్లిన రత్నాపూర్ పాటశాల విద్యార్థులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీసరస్వతిదేవి అమ్మవారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాబోయే పదోతరగతి వార్షిక ఫలితాలలో జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించేలా నిత్యం అమ్మవారి కరుణ, కటాక్షాలు నిడుగా ఉండాలని విద్యార్థులు కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోహైదరాబాద్ రామకృష్ణమఠం ప్రతినిధులు, రత్నాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంపెనీ కాలుష్య వ్యర్థాలకు మూగ జీవాలు అస్వస్థత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాలుష్య పరిశ్రమల వ్యర్థాలు, కంపెనీ ప్రహరిగోడ పక్కన గల గడ్డిని మేసిన మూగజీవాలు తీవ్ర అస్వస్థతకు గురైన మండలంలోని లచ్చిరెడ్డిగూడెం, నవాబ్‌పేట గ్రామాలలో బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బండ నగేశ్, రాయెల్లి కుమార్, నవాబ్‌పేటకు చెందిన కొమ్ము సంజీవ ముగ్గురు కుటుంబాలు గొర్రెలను సాదుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ప్రతిరోజు మాదిరిగానే తమ గొర్రెలను మేతకని నవాబ్‌పేట శివారులోని శుశిపేట కంపెనీ పక్కనే గల రసాయన పరిశ్రమ పరిసరాలలోకి తీసుకెళ్లారు. కంపెనీ గోడ చుట్టు ఉన్న గడ్డిని మేసి కంపెనీ నుంచి వచ్చిన కెమికల్ నీటిని తాగిన సుమారు 13గొర్రెలు, ఒక పెద్ద మేక తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయాయని బాధితులు విలపించారు. అస్వస్థతకు గురైన గొర్రెల విలువ సుమారు లక్షా50వేలు ఉంటుందని గొర్రెలపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను కంపెనీ యాజమాన్యం నష్టపరిహారం అందించి అన్ని విధాలు ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. రసాయన పరిశ్రమల కాలుష్య వ్యర్థాలకు గొర్రెలు అస్వస్థతకు గురై నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని నష్టానికి కారణమైన కాలుష్య కంపెనీపై పీసీబీ అధికారులు చర్యలు చేపట్టాలని నవాబ్‌పేటరంగ మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## వైభవంగా కాలబైరవ స్వామి జయంతి

**ప్రజాపక్షం/రేగోడ్:** కాలబైరవ జయంతి వేడుకలను బుధవారం రేగోడ్ లో వైభవంగా నిర్వహించారు రేగోడ్ బ్రహ్మంగారి మఠం సమీపంలో ప్రతిష్టించిన కాలబైరవుని విగ్రహానికి పంచామృతంతో అభిషేకం ప్రత్యేక పూజలు జ్వాలా తోరణం అన్నప్రసాదాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మఠం పూజారి శివకుమార్ చారి బ్రహ్మంగారి ఆంజనేయులు పూర్ణచందర్ శివాజీ పాటిల్ వీరేశం శివకుమార్ రమేష్ చారి విజయ్ శ్రీనివాస్ రామా గౌడ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రెండేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న వివాహిత వరకట్నం కొరకు భర్త అత్త ఆడపడుచుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ గ్రామానికి చెందిన దివ్య (21) కుర్చపల్లి గ్రామానికి చెందిన మంచాల తిరుమల్‌ను 2023 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రేమ పేరుతో వివాహం చేసుకున్న భర్త తిరుమల్ అప్పటి నుండి అతని తల్లి ఎల్లమ్మ, ఆడపడుచు రాధిక ముగ్గురు కలిసి వరకట్నం కొరకు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు తన తండ్రికి యాదగిరికి ఫోన్ ద్వారా పలుమార్లు చెబుతూ దుఖిస్తూ ఉండేదన్నారు. అది విన్న తండ్రి ఇంటికి వచ్చేయమని కూతురు దివ్యని కోరిన రాలేదని అన్నారు. ఒక వేళ వస్తే తన భర్తతోనే కలిసి వస్తాను తప్ప ఒక్కదాన్ని మాత్రం రాను అని తన తండ్రి చెప్పినట్లు పోలీసులు తెలిపారు. భర్త, అత్త, ఆడపడుచుల వేధింపులు ఎక్కు కావడంతో భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి దివ్య మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు ఫిర్యాది తండ్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై తండ్రి యాదగిరి కూతురు దివ్య మృతికి కారణమైన భర్త, అత్త, ఆడపడుచులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. దివ్య మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఓరుగల్లు బిడ్డ మాస్టర్ ఆఫ్ లా లో గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: ఇంటర్నేషనల్ లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ న్యూ ఢిల్లీలో గల ఈ యూనివర్సిటీలో ఎల్ ఎల్ ఎం చదువును పూర్తి చేసినందుకు న్యూఢిల్లీ లో వరంగల్ జిల్లాకు చెందిన కలకోల అనిల్‌కు బంగారు పథకం తో పాటు సత్కారం లభించింది. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులైన కలకోల అశోక్ బాబు, తల్లి కలకోల రేణుక వారి ఆనందానికి హద్దులు లేకుండా సంబురపడ్డారు. ఈ సందర్భంగా తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గ్రామస్తులంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండి కష్టపడి న్యాయవాది వృత్తిలో పేదవారికి ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉ ద్విఘ్న భరితంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ ఏడవ తేదీ నవంబర్ 2025న న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు ఆయనకు సత్కారం చేయనున్నాయి. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగిపోయారు. ఇది జీవితంలో మరిచిపోలేనిది అంటూ ఉద్విగ్న భరితంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో చీఫ్ గెస్టా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/నర్సాపూర్:** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డిడబ్ల్యూఓ హేమ భార్గవి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూఓ మాట్లాడుతూ, బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పని చేయించడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు అంగన్వాడి టీచర్ ల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు. ఏం చదువుతున్నారు. ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. గ్రామ సంఘాల ద్వారా ప్రతి ఇంటిలో తల్లి తండ్రులకి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నర్సాపూర్ ఎంపీడీవో మధులత మాట్లాడుతూ, గ్రామాలలో, తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. చట్టాల పై అవగాహన గ్రామ స్థాయిలో విసిపిసి ద్వారా అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించడం అవసరమని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సరళ, కవిత, లక్ష్మి నర్సమ్మ, మెడికల్ ఆఫీసర్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/శివ్వంపేట:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తం అనే కార్యక్రమ ఉద్దేశ్యమని జిల్లా నోడల్ అధికారి పుష్పవల్లి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దగొట్టిముక్ల, దొంతి గ్రామాలలో జిల్లా వ్యవసాయాశాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్ర వెత్తల ఆధ్వర్యంలో వరి పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంటీయూ 1010 వరి రకాన్ని పరిశీలించారు. రైతులతో కలసి నోడల్ అధికారి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే మహోత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రతీ మండలంలో ప్రతీ రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్లు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లావణ్య, విస్తరణ అధికారులు వందన, రవివర్మ, గ్రామరైతులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో హమాలి కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గుండెపోటుతో ఓ హమాలీ కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన మామిడాల ఆగులు (50) తన స్వగ్రామం నుండి మండల కేంద్రానికి వచ్చి హమాలిగా విధులు నిర్వర్తిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో ఉదయం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో పని చేస్తూ ఒక్కసారిగా గుండెపోటు రాగా అక్కడే కుప్పకూలి పోయి మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పోదల నాగరాజు, ఆంజనేయులు, వెంకటయ్య, రమేష్, వీరస్వామి, శ్రీనివాస్, మహేందర్, ఖాజా, సలీం, తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



ప్రజాపక్షం/శివ్వంపేట : దళారులను నమ్మి మోసపోవద్దని పండించిన రైతన్నలు లాభపడాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం గ్రామాలలో కొనుగోలు కేంధ్రాలను ఏర్పాటు చేస్తుందని పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, వైస్ ఛైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంధ్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ దళారులను ఆశ్రయించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక నష్టపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంధ్రాలను ఏర్పాటు చేయించి ధాన్యం సేకరణ చేయిస్తుందని ఆయన అన్నారు. పండించిన పంటల విక్రయానికి కొనుగోలు కేంధ్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మధుయాదవ్, డైరెక్టర్ బలవంతరెడ్డి, రవి, రేవ భరత్‌రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు సార శేఖర్ గౌడ్, అంతారం శేఖర్, చిన్న శేఖర్‌గౌడ్, ఎరుకలి శ్రీనివాస్, బుచ్చ యాదయ్య, పల్లె మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బుధవారం లైన్స్ క్లబ్ ఆప్ నర్సాపూర్ స్నేహబంధు అధ్యక్షులు రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆప్ నర్సాపూర్ స్నేహబంధు అధ్యక్ష కార్యదర్శులు మణికొండ రాఘవేంద్రరావు ఏనగండ్ల అశోక్ కుమార్ లు మాట్లాడుతూ, ప్రతివారం ఆస్పత్రికి చికిత్స చేయించుకోవడానికి వచ్చిన రోగులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోశాధికారి వెంకట స్వామిగౌడ్, మాజీ అధ్యక్షులు జైపాల్, వైస్ ప్రెసిడెంట్ లవంగం శ్రీనివాస్, మాణిక్యం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిధి లోని శివాలయం వీధికి చెందిన హోంగార్డు రాజుపేట సతీష్ ఇటీవల అనారోగ్యంతో ఉంటూ బుధవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించి పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హోంగార్డు సతీష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండాగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల నాయకలు కట్ల విష్ణు ఎండి ఖదీర్ మాజీ వార్డు సభ్యడు సిహెచ్ శివ గోపగాని యాదగిరి మాజీ సిటి యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ యుగేందర్ గోదుగు మునేష్ శంకర్ తదితరులు పాల్గోన్నారు.

**ఎస్ఐ గిరిధర్ రెడ్డి పరామర్శ**



మహబూబాబాద్ జిల్లా కోర్టులో హోంగార్డుగా పనిచేస్తున్న సతీష్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న గూడూరు ఎస్ఐ గిరిధర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మృతుని కుటుంబానికి గౌడ్ సంఘం ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/రేగొండ** :మండల కేంద్రం లోని గండి తిరుపతి తండ్రి గండి కొముర‌య్య ఇటీవల అనారోగ్యం తో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేస్తూ రేగొండ గౌడ సంఘం తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని గౌడ్ సంఘం అధ్యక్షులు మోడెమ్ ఉమేష్ గౌడ్ తెలిపారు. ఆయన తో పాటు తడక మల్లేష్ గౌడ్, గండి శంకర్ గౌడ్, పోడేటి సుదర్శన్ గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, కత్తి శంకర్ గౌడ్, తడుక సతీష్ గౌడ్, కొండా మల్లయ్య గౌడ్, కొండా తిరుపతి గౌడ్, పాలకుర్తి శ్రీను గౌడ్, మోతపోతుల సంతోష్ గౌడ్, మాడగాని సమ్మయ్య గౌడ్, ఓరుగంటి తిరుపతి, గుండబోయిన శంకర్, పూజారి బిక్షపతి, మాడగాని సారయ్యగౌడ్, మాడగాని సురేష్ గౌడ్, గండ్రేడ్డి లింగారెడ్డి, మైస బిక్షపతి, మంతెన మొగిలి, ముస్కె రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాఫీటేబుల్ పుసకావిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నె కంటి వెంకట రమణ రచించిన జువెల్స్ ఆఫ్ అసఫ్ జాహీ ది గ్లోరీ ఆఫ్ వరంగల్ అనే కాఫీ బుక్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు బుధవారం ఆవిష్కరించారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక కూడా హాజరయ్యారు. వరంగల్ నగరంలో అస్ఫజాహీల హయాంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వరంగల్ కేంద్రం గా పాలనను చేసిన సుబేదారుల వివరాలు వారి చరిత్రతో కూడిన ఈ కాఫి బుక్ చరిత్ర పరిశోధకులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉపయోగపడుతుందని సి.ఎస్ అన్నారు. పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే చారిత్రక అంశాలతో కూడిన ఈ కాఫీ బుక్ ను వెలువరించడం అభినందనీయమని సి.ఎస్ ప్రశంసించారు. వరంగల్ అంటే... కాకతీయుల పాలన, వేయిస్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే మదికి వస్తాయి. అయితే, వరంగల్ నగరంలో అడుగు పెట్టగానే కాజీపేట నుండి మామునూర్ వరకు నిజాం నవాబులు నిర్మించిన అద్భుతమైన భవనాలు, కాజిపేట రైల్వే స్టేషన్, ప్రస్తుత మిషన్ భగీరథ పథకమైన ఇంటింటికి తాగునీరందించే ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ఎన్నో ఉన్నాయి. వీటితోపాటు వరంగల్ కేంద్రంగా వరంగల్ సుబాహ్ గా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని కొన్ని ప్రాంతాలు ఉండేవి. ఈ వరంగల్ సుబేదారులుగా ఎవరెవరు ఉన్నారు.. వారి ప్రత్యేకతలేమిటి, ఈ విషయమై కొన్ని అరుదైన, విశేషాలతోకూడిన సమాచారంతో పాటు నిజాం నిర్మిత హెరిటేజ్ కట్టడాల ఫోటోలతో కలిపి ఈ కాఫీ బుక్ లో పొందుపర్చడం జరిగింది.ఈ పుస్తకం చరిత్ర అధ్యయన వేత్తలు, విద్యార్థులు, చరిత్రపై ఆసక్తి ఉన్న వారికి ఉపయోగపడుతుంది.

## శాంతి భద్రతలను కాపాడడంలో మోదీ ప్రభుత్వం వైఫల్యం

### ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం / వరంగల్ :** దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించి ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) వరంగల్ నగర కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి అధ్యక్షతన స్థానిక వరంగల్ ఓంకార్ భవన్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్లో 65 లక్షల ఓటర్లను తొలగించి అదే తీరులో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అనుకూల ఓటర్లను మాత్రమే జాబితాలోంచి వ్యతిరేక ఓటర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నదని రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా నియంతృత్వ పద్ధతుల్లో వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు దేశ రాజధాని అయిన ఢిల్లీ నడిబొడ్డున ఎర్రకోట వద్ద, పెహల్గాం లలో ఉగ్రవాదులు బాంబులు పేల్చి ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ప్రభుత్వానికి కనీస స్పృహ లేదని ఉగ్రవాదాన్ని అరికట్టి శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రజలు నిరుద్యోగం, దారిద్రం, ఆకలి చావులు పెరిగిపోయి అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్న గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయకుండా రైతుల్ని, కార్మికుల్ని దోచుకునే విధంగా కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ తమ అధికార దాహాన్ని తీర్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆ దిశలో పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి మాలోత్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ మహానగరాన్ని తీర్చిదిద్దామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం వర్షాల ముంపు నుంచి కూడా రక్షించలేకపోతున్నదని నగరంలో పేదలు కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా తక్షణమే వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి న ర ప్రతాప్, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, పరిమళ గోవర్ధన్ రాజు ,మహమ్మద్ మెహబూబ్ పాష, ఎజ్జని మల్లికార్జున్, మలోతు ప్రత్యూష, అప్పనపురి నర్సయ్య, రా యినేని ఐలయ్య, రాజేందర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**ప్రజాపక్షం/ఖానాపూర్:**నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన నన్నెబోయిన అనసూర్యకు రూ.20వేలు, తండ జోష్ణకు రూ.20వేలు, ఎస్కె యాకూబ్‌కు రూ.26వేల, బండారి శ్రావణికి రూ.25వేల చెక్కులను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు బుధవారం లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, కిసాన్ సెల్ ఖానాపూర్ మండలాధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ సాహెబ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ నెంబర్ గిరగని నర్సయ్య, ఖానాపూర్ మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న(పులి), బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నారగాని సమ్మయ్య, కార్యదర్శి కోడి శ్రీశైలం, బుధరావుపేట ఓబిసి సెల్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## 17న చలో డిల్లీ

### ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బేతల్ కిరణ్

**ప్రజాపక్షం/ మరిపెడ:**ఈనెల 17న ఛలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బేతల్ కిరణ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి జీనక స్వామి అధ్యక్షతన జరిగి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జి సిజే గవాయి గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన పిలుపునిచ్చారు మరిపెడ మండలంలోని దళితులందరూ ఈ సభను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు గార్ల మండల ఇంచార్జి దూడపంగు శ్రీనివాస రావు మాదిగ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, వంగూరి బాబు, జినక శ్రీను, జినక రమేష్, ఉపేందర్, సన్నీ, చింటూ, టోనీ, తదితరులు పాల్గొన్నారు.

## యశ్వంత్ దాసరికి "యువ శాంతి దూత" అవార్డు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈసిఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరికి అంతర్జాతీయ శాంతి ప్రోత్సాహక సంస్థ నుండి "యువ శాంతి దూత అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రదానం చేశారు. యశ్వంత్ దాసరి క్రీడా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, శాంతి మరియు సామరస్య విలువలను ప్రోత్సహించినందుకు ఈ గౌరవం లభించింది.ఈ సందర్భంగా యశ్వంత్ దాసరి తల్లిదండ్రులు విజయ్ కుమార్, వసంత తమ కుమారుడు సాధించిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ దాసరి మాట్లాడుతూ ఈ అవార్డు తనకు గొప్ప ప్రేరణ అని, భవిష్యత్తులో భారతదేశానికి కీర్తి తేవడానికి ఎయిర్ పిస్టల్ షూటింగ్ రంగంలో మరింత కృషి చేస్తానని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మండలం రాంపూర్ కమలాపూర్ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో పంచగిరి రాజేందర్ (38) అనే వ్యక్తి మృతి చెందినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పంచగిరి రాజేందర్ (38 సంవత్సరాలు) మున్నూరు కాపు వర్గానికి చెందినవాడు కాగా వృత్తిరీత్యా లారీ డ్రైవర్ ఉదయం, భూపా లపల్లిలో తన పని ముగించుకొని బైక్ (ఎపి 36 ఎన్ 5881) పై ఇంటికి తిరుగు ప్రయాణంలో ఉంటే, కమలాపూర్ స్మశానవాటిక దాటిన వెంటనే గుర్తు తెలియని వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన వాహనం ఢీకొట్టడం వల్ల రాజేందర్ కింద పడిపోయి తీవ్ర గాయాలు పొందారు. తక్షణమే 108 అంబులెన్స్ ద్వారా 100 పడకల ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు ఉదయం 11:50 గంటలకు మరణించినట్లు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య పంచగిరి స్వర్ణలత ఫిర్యాదు మేరకు అన్ని కోణాలలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ డి.నరేష్ కుమార్ తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రానికి చెందిన బండారి రాజు భార్య బండారి రమ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న బండారి రాజు బాల్య మిత్రులు 1997.98 పదో తరగతి మిత్రులంతా రూ. 50 వేలు రాజుకు కుటుంబానికి అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన రవి, ఎండీ రఫీ, ఎండీ అఫ్రోజ్, జెరిపోతుల యాకయ్య, కర్ణాకర్‌రెడ్డి, ఎండీ ఫిరోజ్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడైన బండారి రాజు భార్య బండారి రమ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి 50 కిలో బియ్యం , ఆయిల్ క్యాన్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ఫౌండేషన్ ప్రతినిధి యూసుఫ్, చిన్నాల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, ఐత కుమార్, చందు మల్లేశ్, మైస వెంకటేశం, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, కస్రబోయిన కుమార్, కుంట రాంబాబు, పిరని వెంకన్న, బండారి అశోక్, చందు లక్ష్మణ్, గారె నరేశ్, ఎర్రబోయిన సంపత్, తుమ్మల కొమురయ్య, కుక్కల ఎల్లయ్య, పయ్యావుల కుమార్, బండి సింహాద్రి, కసరబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# 15న కామారెడ్డిలో బిసి ఆక్రోష్ సభ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** బిసి రిజర్వేషన్ల సాధన సమితి మరియు బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసిల ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బిసి ఆక్రోశ సభ విజయవంతం చేయాలని ఆయా సంఘాల నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం వారు కరపత్రం ఆవిష్కరించారు. సందర్భంగా నేతలు రాంచంద్రం, కర్రోల్ల రవిబాబు, సర్గం రాజేశం, పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనివాస్, మైస రాములు, మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఐఎఎస్ చిరంజీవులు, బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్, బీసీ ఫ్రంట్ నేతలు బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పోరాటానికి అందరూ కలిసి రావాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి భారత రాజ్యాంగంలో 9 షెడ్యూల్లో చేర్చే ప్రక్రియలో నిజాయితీ లేకుండా తప్పుడు జీవోలతో బీసీ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అలాగే బీసీ రిజర్వేషన్ల బిల్లును భారత రాజ్యాంగంలోని 9 షెడ్యూల్లో పెట్టమని నిర్లక్ష్యంగా ప్రకటించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీల మాయా క్రీడలను చూస్తూ మౌనంగా ఉండి బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్య వైఖరి తగదని నిలదీశారు. అనంతరం ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బిసిల సమస్య ఈ దేశ ప్రధాన సమస్య అనే నిజం తెలిసి కూడా అగ్రకుల పాలక వర్గాలు పట్టించుకోకుండా మభ్యపెడుతూ, మాయ చేస్తూ తమ ఓట్ల రాజకీయంతో పబ్బం కదుక్కుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా సంఘాల నాయకులు స్వామి, కేతోజి వినోద్, కానుగుల రమణాకర్, గాజుల రవి, వెంకటేష్ శిలసారం ప్రవీణ్, కన్నా యాదవ్, వేణు, పంబాల ఎల్లయ్య, చేబర్తి యాదగిరి, కొక్కొండ శ్రీనివాస్ చారి, కాసర్ల యాదగిరి పాల్గొన్నారు.

## రద్దీ ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం రోజున నిజాంపేట పోలీసుల ఆధ్వర్యంలో పలు రద్దీ ప్రాంతాలలో నార్కోటిక్ డాగ్ మరియు బాంబు స్క్వాడ్ వారి సహాయంతో తనిఖీలు చేయడం జరిగింది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని నిజాంపేట ఎస్సై రాజేష్ తెలిపారు. అలాగే ప్రజలకు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తుల సమాచారం లేదా అనుమానాస్పద వస్తువుల గురించి తెలిసిన వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాల్సిందిగా ఎస్సై రాజేష్ తెలిపారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించాలని టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని కొండాపూర్ ,గొల్లపల్లి గ్రామాల్లో బుదవారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారభించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిఎస్ఎస్ చైర్మన్లు మాణిక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనడానికి సిద్దంగా ఉందని రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, తహసీల్దార్ అశోక్, ఎఓ గణేష్, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింలు,ప్రభుదాస్ ,శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ,నాషద్ ఫాతిమా సోసైటీ డైరెక్టర్లు రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైద్యం పట్ల భరోసా కల్పించిన ఘనత కెసిఆర్‌దే

ఎఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీలు గుప్పించిన సిఎం రేవంత్ రెడ్డి అనంతరం వాటిని గాలికి వదిలేసినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు బుధవారం అహ్మదీపూర్‌లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వైద్యం పట్ల నమ్మకం భరోసా కల్పించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. నిరుపేదలకు బాసట కల్పించి వారి కండ్లలో సంతోషం చూసినప్పుడే ఆ ప్రభుత్వానికి విలువ ఉంటుందని తెలిపారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, ఇచ్చిన ఫక్ ఆరు గ్యారెంటీల అమలు చేసేవరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పాలన స్తంభించిందని, వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బిసి రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ కు 8 ఎంపిలు, బీజేపీకి 8 ఎంపిలు ఉన్నప్పటికీ ఫలితం శూన్యమని అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిసి బిల్లు అమలు చేయడంలో జాతీయ పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మద్ది రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, ఆహ్మద్, నిజామోద్దీన్, కిష్టారెడ్డి, సంజీవరెడ్డి, ముత్యం గౌడ్, ప్రభాకర్, రాజ్ కుమార్, కర్నాకర్ రెడ్డి, పోచయ్య, సింహం, తదితరులు పాల్గొన్నారు.

## 19వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు

-జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమా అధికారి లలితా కుమారి మాట్లాడుతూ ఈనెల 12 నుండి 19 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు జరుగుతాయని తెలియజేశారు. ఈ ఉత్సవాలో సీనియర్ సిటిజన్స్ అందరూ పాల్గొనాలని తెలియజేశారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ , సంక్షేమ చట్టం 2007 సీనియర్ సిటిజన్ కొరకు ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. ఈ సంక్షేమ చట్టం గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలని అందరికి తెలియజేయాలని కోరారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లల వలన ఎదుర్కొంటున్న సమస్యల కొరకు వృద్ధుల పోషణ ,సంరక్షణ కొరకు ప్రత్యేకమైనటువంటి టోల్‌ఫ్రీ నెంబర్ 14567 ఏర్పాటు చేయబడిందని ఈ టోల్ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీ ఓ సూర్య రావు, వయోవృద్దుల ,దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, వయోవృద్దులు,దివ్యాంగులు ,ట్రాన్స్ జెండర్స్ , శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విజయ రావు ,అశోక్ కుమార్, సంగయ్య ,కృష్ణ ,సత్తయ్య నరసింహ రెడ్డి,ఖాదర్ మైనుద్దీన్ లు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్న గారి లాలా గౌడ్ తన హోటల్లో అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి బుధవారం రోజున నస్కల్ గ్రామాన్ని చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులైన రాజమణిని వెన్నుకట్టి అధైర్య పడద్దని ధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహమ్మద్ గౌస్, మహమ్మద్ అబ్దుల్, బిజ్జా సంపత్, వెంకటస్వామి గౌడ్, రవికాంత్, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## మున్సిపల్ అధికారులూ... జర జలధారను ఆపండి

విజయక్రాంతి

**ప్రజాపక్షం/గుమ్మడిదల :** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి ప్రభుత్వ పాఠశాల ఎదురు పోచమ్మ ఆలయం వద్ద నిత్యం జలధార వస్తూ అటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సామాన్య ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. గ్రామంలోని మంచినీళ్లు రావడం లేదని గ్రామ నివాసులు నీళ్ల ట్యాంకర్లతో నివసిస్తున్నారు. వచ్చిన ఆర కొర నీళ్లను ఆదా చేస్తూ జీవస్తున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాల పోచమ్మ గుడి వద్ద మంచి నీళ్లు వృదాగాపోతున్నాయి. సుమారు నెల రోజులు గడుస్తున్నప్పటికి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు పరిశ్రమలకు వెళ్లే సామాన్య ప్రజలకు ముఖ్య రహదారి కావడంతో లీకేజ్ అవుతున్న నీళ్ల నుండి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది దృష్టి సారించి రోడ్డుపై లీకేజ్ అవుతున్న మంచినీళ్ల దారను ఆపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఇదే పరిస్థితి కనిపిస్తుంది. సంబందిత అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు అధికారులకు తెలియజేస్తున్నారు.

# నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో రూ.30 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మేన్ వై.ప్రభు ,మార్కెట్ కమిటీ చైర్మేన్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, సోసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి, నర్సిములు ,మాజీ సర్పంచ్ వహీమ్, పంచాయతీ కార్యదర్శి నర్సమ్మ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, అంజనేయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన మాట అమలు చేయండి

డిసెంబర్ 9 వరకు అమలు చేయకుంటే ఉద్యమం చేస్తాం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే వచ్చె నెల డిసెంబర్ 9 వరకు అమలు కాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు గడిపె మల్లేశ్ అధ్వర్యంలో హుస్నాబాద్ మండల తహసీల్దార్ లక్ష్మ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడుస్తున్నా నేటికి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట నేటికీ నిబెట్టుకోలేనదని అవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు చేసిన త్యాగాలు వారు చేసిన కృషి ప్రభుత్వం గుర్తించి వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుకోకపోతే డిసెంబర్ 9 వ తేది నుండి తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమకారులు అందరం ఉద్యమాన్ని ఉదృతం చేసి మాసత్తా ఏమీటో చూపిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మెన్ కుమారస్వామి, శ్రీనివాస్, ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళ అధ్యక్షురాలు ఐలప్రసన్న , బండిరికుమార్, జాగీరు సత్యానారయణ, ఐలేని సంజీవరెడ్డి, అంకుశవలి, రమేశ్‌రెడ్డి,అక్బర్‌లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట త్ర టౌన్ సిఐ విద్యాసాగర్ అన్నారు. బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో శ్రీవాణి హై స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, షీ టీంలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు అకాతాయిల వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా డయల్ 100కు లేదా షీ టీమ్ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సోషల మీడియాలో గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయారాదని వ్యక్తిగత వివరాలు,ఫోటోలు పంపిచరాదని అన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ వేధింపులకు గురైతే తక్షనమే సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాధు చేయాని తెలిపారు.సిద్దిపేట ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలను నడపాలని వాహనం వెంట సరైన పత్రాలు ఉండాలని ద్విచక్ర వాహన దారలు హెల్మెంట ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడుపరాదని సూచించారు.విద్యార్థినులు,మహిళలు భధ్రత కోసం టీ సాట్ యూప్‌ను మోబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో దానిని వినియోగించే విధానాన్ని వివరించారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉండే షీ టీమ్ నెం.8712667434ను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎఎస్ఐ కిషన్ పవార్,మహిళా కానిస్టేబుల్‌లు రజిత, మమత, ప్రవీన్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దొంగలను అరెస్టు చేసిన త్రీటౌన్ పోలీసులు

సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని

సిఐ విద్యాసాగర్




**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మైత్రి వనంలో లిఫ్ట్‌కు సంబంధించిన ఎలివేటర్ బ్రాకెట్స్‌ను ఇంటినుండి అపహరించిన మహిళ దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు. దుబ్బాక మారెమ్మ గడ్డకు చెందిన పనేటి భూదవ్వ, తూర్పాటి నావిక, పర్వతం రోజా, పనేటి లతలు మైత్రివనంలో అనుమానస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అనుమానించి అదుపులోకి తీసుకొని విచారించగా ఆర్ఆర్‌నగ్‌లో ఇంటికి సంబంధించిన ఎలివేటర్స్ బ్రాకెట్స్ చోరి చేసి రాజీవ్‌రహాదారి రంగధాంపల్లి రాజరాజేశ్వర స్క్రాప్ షాపులో యజమాని నాజుకు విక్రయించినట్లు తెలిపారు. అనంతరం నిందితులతో కలసి మామిడిపల్లి నాగరాజు విక్రయించగా 10వేల లిఫ్ట్ ఎలివేటర్స్ బ్రాకెట్స్ స్వాధీనం పర్చుకున్నట్లు తెలిపారు. ఆనంతరం నిందితులతో పాటు దొంగ సోత్తును కొనుగోలు చేసిన నాగరాజను అరెస్టు చేసి జ్యాడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈసందర్భంగా త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ సిద్దిపేటలో షాపుల యజమానులు, దుకాణాల యజమానులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నేరస్తులను పట్టుకోవటంలో వ్యక్తిగత భద్రద విషయంలో సెన్సాఫ్ సెక్యూరిటీకి సిసి కెమెరాలు చాల ముఖ్యమన్నారు. సిద్దిపేట పట్టణంతో పాటు, గ్రామాల్లో సిసి కెమెరాల్లో ఏర్పాటుకు పోలీసు శాఖకు సహకరించాలన్నారు. కాలనీలో ఎవరైన వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు.



# మెనులో నాణ్యమైన భోజనం అందించాలి

బాలికల ప్రొటెక్షన్ సభ్యురాలు గోగుల సరిత

**ప్రజాపక్షం/సిద్దిపేట :** తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు గోగుల సరిత సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా గోగుల సరిత ముందుగా మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నా భోజనం మెనుప్రకారం ఉన్నాయా లేదా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత మెనులో నాణ్యమైన భోజనం ఇవ్వాలని, పరిశుభ్రంగా ఉండాలని, వండకంలో చాల జాగ్రత్తలు తీసుకోవాలని వంటవారికి సూచించారు. ఆనంతరం విద్యార్థినీల టాయ్‌లెట్స్‌ను పరిశీలించి, ఇంకా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధాయునికి సూచించారు. ఆనంతరం 9వ తరగతి క్లాస్ రూంకు విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనంగా తరగతి గదులు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానన్నారు. సాయంత్రం పాఠశాలలో బయట నుండి వచ్చేవారు విద్యార్థినీలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈసమస్య పరిష్కారానికి పోలీసుల ప్రోటేక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఆనంతరం పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించి బాలల యొక్క ఆవశ్యకతను తెలిపారు. ఏలాంటి ఇబ్బందులు ఉన్న తనకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వేల్ఫేర్ ఆఫీసర్ శారద, ప్రధానోపాధ్యాయులు నీలకంటి మనోహర్, ఎండిఎం ఇంచార్చి మల్లయ్య, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల బాగోగులు మేమే చూసుకుంటున్నాం

పత్రికలో వచ్చిన అవాస్తవ కథనాన్ని ఖండించిన కుమారులు

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** 'ఆస్తులు పంచుకున్నారు.. కానీ తల్లిదండ్రులకు తిండి పెట్టడం లేదు' ఇదేమిటని అడిగితే తండ్రిపై కొడుకుల దాడి అంటూ.. ఓ పత్రిక మెయిన్ ఎడిషన్‌లో ప్రచురించిన కథనం పూర్తిగా అవాస్తవమని సిద్దిపేట జిల్లా అక్కన్నపేటకు చెందిన మిట్టపెల్లి లక్ష్మీ వెంకటయ్య దంపతుల కుమారులైన సత్యనారాయణ, సదయ్య ఖండిచారు.

తమ తల్లిదండ్రుల పేరిట వున్న భూమిని వారి ఇష్టపూర్వకంగా వేరే వ్యక్తులకు విక్రయించగా వచ్చిన డబ్బును తల్లిదండ్రుల కోసం ఇంటి నిర్మాణంకై వెచ్చించారని మిగిలిన డబ్బుల నుంచి ఎవరి వాటా వారు పంచుకోగా రూ.8లక్షలను తల్లిదండ్రుల పేరిట స్థానిక బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయగా వాటి నుంచి వచ్చే వడ్డీ నెలకి రూ.4వేలతో పాటుగా అన్నదమ్ముల నుంచి మరో రూ.లు 3 వేలు కలిపి మొత్తంగా రూ.7వేలు ప్రతీ నెల తమ తల్లిదండ్రులకే అందుతున్నాయని స్పష్టం చేశారు. ఇలా ప్రతీ నెల వారి బాగోగులు తామే చూసుకుంటున్నామని ఇలాంటి నిరాధారమైన కథనాలు పత్రికల్లో ప్రచురించడం తగదని, ఇవి తమ మనోభవాలను దెబ్బతీసేలా వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# అక్రమ కేసులు నమోదు చేసి బైండోవర్ చేశారని ఆరోపణ

ప్రజాపక్షం/భీమిని/మంచిర్యాల: భీమిని మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ తమ కుటుంబంపై కక్షపూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు నమోదు చేసి, అన్యాయంగా బైండోవర్ చేశారని ఆరోపిస్తూ వడాల గ్రామానికి చెందిన పంజాల ప్రమోద్ గౌడ్ మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌కి ఫిర్యాదు చేశారు. బాధితుడు ప్రమోద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గత రెండు నెలలుగా తన సోదరులు పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల ప్రకాశ్ గౌడ్ లు రాజకీయ అండదండలతో కుట్ర పన్ని తమ కుటుంబంపై రెండు కేసులు పెట్టించారని తెలిపారు. తాము ఇచ్చిన ఫిర్యాదులను ఎస్ఐ పట్టించుకోకుండా, శ్రీనివాస్ గౌడ్, ప్రకాశ్ గౌడ్ లకు మద్దతుగా వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. తాజాగా నవంబర్ 11న ఎలాంటి తప్పు చేయకపోయినా తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం అన్యాయం అధికార దుర్వినియోగం అని ప్రమోద్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సోదరులు స్థానికంగా రేషన్ బియ్యం బెల్ట్ షాపు దందా నిర్వహిస్తూ, ఆర్థిక లావాదేవీల ద్వారా ఎస్ఐని ప్రభావితం చేస్తున్నారని, వారి మాట విని పోలీసులు తమపై చర్యలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పుడు ఎస్ఐ దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడి, విచారణ లేకుండానే కేసు బనాయించారని, దీంతో తమ కుటుంబం తీవ్ర మానసిక ఒత్తిడికి గురైందని ఆయన తెలిపారు. భీమిని ఎస్ఐ ప్రవర్తనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని డిసిపిని ప్రమోద్ గౌడ్ కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పంజాల పంజాల సునీత, పంజాల అఖిల్ గౌడ్, పంజాల నిఖిల్ గౌడ్ ఉన్నారు.

## సిర్పూర్‌టిలో జోరుగా ఇసుక, మొరం మాఫియా అక్రమ తవ్వకాలు

ప్రజాపక్షం/సిర్పూర్‌టి: సిర్పూర్ టి మండలంలో ఇసుక, మొరం, మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో జెసిబిలు, ట్రాక్టర్లు ఉదయం 7 గంటల నుంచే సాయంత్రం వరకు నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో లారీలలో ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంద్రమ్మ పేరుతో ఇసుక మాఫియా పెత్తనం చెలాయిస్తూ సిర్పూర్ టి లో అక్రమ వ్యాపారం నడుపుతున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోని పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో సంఘటనా స్థలానికి వెళ్లిన అధికారులు వీటిని జెసిబిలు కావు అంటూ ఎగవేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, వాగులు, చెరువులు ఇసుకు తీసుకోవడం వల్ల బావులు బోర్లు ఎండిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు మాఫియాపై చర్యలు తీసుకోవాలని, లేదంటే మండలవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు.

## ఐకెపి కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిపిఎం..

ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపూర్ మండల సమాఖ్య కార్యాలయన్నీ డీపీఎం విజయలక్ష్మి గురువారం సందర్శించారు. ఖానాపూర్ మండల సమైక్య సిబ్బందితో వ్యవసాయదారులకు సంబంధించిన బ్యాంకు లింకేజీ, సమైక్య సంఘ సభ్యులు రికవరీ విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మండలంలో గల సిసిల వారిగా వారి పని తీరు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ఈ నెల లోపు 100 శాతం టార్గెట్ పూర్తి చేయాలని సిసిలకు తెలియజేశారు. సమావేశంలో ఏపిఎం మల్లేష్, సీసీలు, తునికి రాజేందర్, శ్రీనివాస్‌రావు, శ్యామల రతిలాల్, అకౌంటెంట్ నరేందర్, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

ప్రజాపక్షం/దిలావర్‌పూర్:మండలంలోని గుండంపల్లి గ్రామంలో భవాని గ్రామ సంఘం డిఆర్డిఏ, ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రన్ని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని ప్రభుత్వ మద్దతు ధర ఈ గ్రేడ్ ధాన్యానికి 2389,బి గ్రేడ్ ధాన్యానికి 2369,సన్న ధాన్యానికి బోనస్ గా 500 ఇవ్వడం జరుగుతుందని రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బోస్, దేవేందర్ రెడ్డి, సీసీలుముత్యం, పోశెట్టి, మండల సమైక్య అధ్యక్షురాలు సునీత, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/నస్పూర్: ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. తనిఖీల నిమిత్తం స్టేషన్‌కు చేరుకున్న సిపికి పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిపి పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్యలు తెలుసుకున్నారు. రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేయడంతోపాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించి, గ్రామాలను, కాలనీలను సందర్శించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలని, పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలని అన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరిగే లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులు రాజీ పడేవిధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గం అని సూచించాలని తెలిపారు. తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్, ఎసిపి ప్రకాష్, మంచిర్యాల రూరల్ సిఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఇఎస్ఐ అమలు చేయాలి



ప్రజాపక్షం/శ్రీరాంపూర్: సింగరేణిలో విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ, కన్వేయన్స్ డ్రైవర్లు, సూపర్ వైజర్లతో సహ అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఇఎస్ఐ) అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల వేతనంపై కేంద్ర ప్రభుత్వం సీలింగ్‌ను విధించిందని, ఫలితంగా రూ.21 వేల వేతనం దాటిన స్కిల్డ్ కార్మికులకు ఇఎస్ఐ అమలు కావడం లేదని ఆయన ఆరోపించారు. కార్మికులకు అటు సింగరేణి ఆసుపత్రిలో కుటుంబ సభ్యులకు వైద్యం అందించక ఇటు ఇఎస్ఐ అమలు చేయకపోవడంతో వైద్యానికి దూరమవుతున్నారని అన్నారు. 2017లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇఎస్ఐ అమలుకు వేతనం సీలింగ్‌ను నిర్ణయించిందని, గత 10 సంవత్సరాలుగా వేతనం సీలింగ్‌ను మార్చలేదని ఫలితంగా లక్షలాది మంది కాంట్రాక్టు కార్మికులు ఇఎస్ఐ సదుపాయాన్ని కోల్పోతున్నారని అన్నారు. యాజమాన్యాల లాభాలపై లేని సీలింగ్ కార్మికుల సంక్షేమానికి ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణం ఇఎస్ఐ, పిఎఫ్, బోనస్‌పై ఉన్న సీలింగ్‌లను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి గట్టు మహేందర్, నాయకులు సమ్మన్న, శ్రీనివాస్, సురేష్, సాగర్, సంతోష్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు



ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్: వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల పట్టణం ఆర్‌బిహెచ్‌వి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బిజెపి నాయకులు సామూహిక వందేమాతరం ఆలాపన చేశారు. అనంతరం హర్ ఘర్ స్వదేశీ ఘర్ ఘర్ స్వదేశీ కార్యక్రమంపై స్వదేశీ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనలో మన భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయడానికి దేశ ప్రజలను ఐక్యం చేయడానికి బంకిం చంద్ర ఛటర్జీ ఈ వందేమాతరం గీతం రచించారని అన్నారు. వందేమాతరం దేశ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేసిందని అన్నారు. అదే విధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్ ఆత్మ నిర్భర్ భారత్ వికసిత భారత్ 2047లో భాగంగా ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు ఉపయోగించి దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం జాజు, అశోక్, జోగుల శ్రీదేవి, కమలాకర్ రావు,సతీష్ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, మట్టుపల్లి జయరామ రావు, పల్లి రాకేశ్, రాజా బాబు, నాగేశ్వర్ రావు, రాజమౌళి, శ్రీనివాస్, సత్యనారాయణ, జగ్జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :దివ్యాంగుల ధ్రువీకరణ పొందడానికి అర్హులు ఈ నెల 14, 17, 18, 21, 25 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. దత్తరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవా కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత తేదీల్లో శిబిరానికి హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. నూతన పత్రాల కోసం కోవిడ్ నిబంధనలను పాటిస్తూ సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 14న మూగ చెవిటి సమస్యలున్నవారికి, 17న కంటిచూపు సమస్యలున్నవారికి, 18న మానసిక వైకల్య నిర్ధారణకు, 21న ఎముకల సమస్యలకు, 25న రక్తస్రావ రుగ్మత, సికిల్ సెల్, తలసేమియా, హిమోఫిలియా పరీక్షలు చేస్తారని ఆయన వివరించారు.

## జాతీయ కుష్టు వ్యాధిపై అవగాహన



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం ఏరియాలోని అరుణక్క నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మమత జాతీయ కుష్టు వ్యాధి అవగాహన సదస్సులో జాతీయ టీకాల కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల వైద్య పరీక్షలు చేపట్టారు. బుధవారం ఉప కేంద్రంలో ఐదుగురు పిల్లలకు టీకాలు వేశారు. డాక్టర్ మమత మాట్లాడుతూ వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. కీటక జనిత వ్యాధులు, స్వల్ప వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలని సూచించారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులను దూరం చేయవచ్చని పేర్కొన్నారు. అసంక్రమణ వ్యాధులు వస్తున్న కారణంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు జీవనశైలిని మార్చుకొని మంచి అలవాట్లను చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వజ్ర, సునీత, లలిత, సుధ, ఆశా కార్యకర్తలు, సిహెచ్ఓ లింగారెడ్డి, డిపిఎంఓ రాఘవయ్య, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## సిర్పూర్‌టిలో పెరిగిన చలి తీవ్రత



ప్రజాపక్షం/సిర్పూర్ టి:సిర్పూర్ టి మండలంలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. సాయంత్రం పడుతూనే గాలులు చల్లగా వీచి వాతావరణం వణికిస్తోంది. తెల్లవారుజామున పొగ మంచు కమ్మేసి రహదారులు తెల్లగా కనిపిస్తున్నాయి. చలికి తట్టుకోలేక ప్రజలు మంటల చుట్టూ చేరి వేడి తీసుకుంటున్నారు. మోటార్ సైకిళ్లపై ప్రయాణించే వారు, పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు చలికి ఇబ్బంది పడుతున్నారు. చాలామంది స్వెటర్లు, దుప్పట్లు వేసుకుని బయటకు వస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లల్లో చలి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం రాబోయే కొన్ని రోజుల పాటు చలి మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, చలి తీవ్రతను తట్టుకోలేని వృద్ధులు పిల్లలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## సరిహద్దులో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు

ప్రజాపక్షం/సిర్పూర్ టి :సిర్పూర్ మండలంలో అక్రమ రవాణాలను అరికట్టేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు హుడికిలి గ్రామం వద్ద, వెంకట్రావు పేట్ సమీపంలో రెండు ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టుల వద్ద తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది 24 గంటలు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానాస్పద రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.